తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం/సిటిఓ శేరిలింగంపల్లి జోన్ : జిహెచ్ఎంసి
మెయిల్ : sew.ghmc@gmail.com సెల్ నెం : 7337367271

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

నిట్ నెం. 05/SE-CTO/SLPZ/GHMC/2024-25, తేది : 23.10.2024
నిట్ నెం. 05/SE-CTO/SLPZ/GHMC/2024-25 తేది : 23.10.2024
పని యొక్క పేరు మనుషులు మరియు యంత్రాలను ఏర్పాటు చేయడం, ఎన్‌టిఎఫ్ కొరకు, సర్కిల్-19, సర్కిల్-20, సర్కిల్-21 & సర్కిల్-22 లలో, సిటిఓ, ఎస్ఎల్‌టిజెడ్, జిహెచ్ఎంసి. (4 ఐటెంలు) అంచనా వ్యయం / ఇసిబి (రూ.లక్షలలో) రూ. 126.10 లక్షలు బిడ్డ స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది& సమయం 04.03.2024 ఉ. 11.00 గం. 07.03.2024 ఉ. 11.30 గం. ఆఫీసర్ పేరు & చిరునామా, సెల్ నెం. ఎస్ఇ-సిటిఓ, ఎస్ఎల్‌టిజెడ్, సిహెచ్ఎంసి, సెల్ నెం. 7337367271
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్/సిటిఓ, శేరిలింగంపల్లి జోన్ : జిహెచ్ఎంసి
DIPR R.O.No.5756-PP/CL/ADVT/1/2024-25, Dt:23.10.2024

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/326/2024 **17-10-2024**

Union Bank Of India
Versus
Eminosoft India Pvt Limited and Others

To
(CD 1) Eminosoft India Pvt Limited, Rep. By Its Directors, Plot No. 164, S.No. 48, Kavuri Hills, Madhapur, Hyderabad, Telangana-500081
(CD 2) Nukapogu Srinivasa Rao, S/o N Yesu, Occ: Business, R/o #31-B, Road No.5, Jubilee Hills, Hyderabad, Telangana-33
(CD 3) Panchumarthy Ramakrishna, S/o P. Sambasiva Rao, Occ: Business, R/o. H.No. 24-143/8/1/1P, No. 52,Vishnupuri, Malkajgiri, Hyderabad-500047

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in **OA/321/2021** an amount of **Rs 2977183 (Rupees Twenty Nine Lakhs Seventy Seven Thousands One Hundred Eighty Three Only)** along with pendentellite and future interest @ 12.90 % Simple Interest Yearly w.e.f. **02/07/2021** till realization and costs of **Rs 80810 (Rupees Eighty Thousands Eight Hundred Ten Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited)..

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **19-12-2024** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date **17-10-2024**

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2)

ఐబిసి,2016 ప్రకారం విక్రయ ప్రకటన

సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
CIN -U27100TG2007PLC056809
లిక్విడేటర్ యొక్క కార్యాలయం: 6-3-249/6, "అల్కాజార్ ప్లాజా& టవర్స్" రోడ్ నెం.1, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, ఇ-మెయిల్: crip.sbil@gmail.com

దిగువ పేర్కొన్న మెసర్స్ సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్స్), సిఐఎన్ : **యు27100టిజి2007పిఎల్‌సి056809** యొక్క ఆస్తుల యొక్క - లిక్విడేషన్ ఎస్టేట్ రూపంలో లిక్విడేషన్‌లో ఉన్నవి లిక్విడేటర్ ద్వారా విక్రయానికి ఉంచబడినవి. సదరు ఆస్తులను మరియు ప్రాపర్టీలను "ఎక్కడ ఎలా ఉన్నదో అదే విధంగా" "ఏదైతే ఉన్నదో అదే" "ఎక్కడైతే ఉన్నదో అదే" "ఎలాంటి రికోర్స్ ప్రాతిపదికత లేకుండా" ఇ-వేలం నిర్వహించి విక్రయించబడును.వివరాలు టేబులర్ రూపంలో దిగువ చూపబడినవి. ఆప్షన్ ఎ లేదా ఆప్షన్ బి:

వివరాలు	వేలం తేదీ మరియు సమయం	రిజర్వ్ ధర	ధరావత్తు (తిరిగి ఇవ్వబడును)	బిడ్ పెంపు మొత్తం
ఐబిబిఐ (లిక్విడేషన్ విధానం) రెగ్యులేషన్స్,2016లోని రెగ్యులేషన్ 32ఎ మరియు 33(1) ప్రకారం మరియు దీనితో పాటుగా చదవదగిన రెగ్యులేషన్ 32(ఇ) ప్రకారం గోయింగ్ కన్‌సర్న్ విధానం ద్వారా కంపెనీ యొక్క విక్రయం నిర్వహించబడును	19-11-2024, మంగళవారం, ఉ.గం.11-00 నుంచి మ.గం.1-00 వరకు ఐఎస్‌టి	రూ.5.40 కోట్లు	రూ.0.54కోట్లు	రూ.0.10 కోట్లు
ఆప్షన్ 'బి'				
ఐబిబిఐ (లిక్విడేషన్ విధానం) రెగ్యులేషన్స్,2016లోని రెగ్యులేషన్ 32ఎ మరియు 33(1) ప్రకారం మరియు దీనితో పాటుగా చదవదగిన రెగ్యులేషన్ 32(ఎఫ్) ప్రకారం గోయింగ్ కన్‌సర్న్ విధానం ద్వారా కార్పొరేట్ డెటార్ ద్వారా వాణిజ్యం యొక్క విక్రయం నిర్వహించబడును	19-11-2024, మంగళవారం, ఉ.గం.11-00 నుంచి మ.గం.1-00 వరకు ఐఎస్‌టి	రూ.5.40 కోట్లు	రూ.0.54కోట్లు	రూ.0.10 కోట్లు

1. దిగువ సంతకందారు ద్వారా ఇ-వేలం ప్లాట్‌ఫామ్ విధానం ద్వారా http://nesl.co.in/ (అపరిమిత 5 నిమిషాల నిడివి ద్వారా) ప్లాట్ ఫామ్ ద్వారా విక్రయం నిర్వహించబడును.
2. "ఎక్కడ ఎలా ఉన్నదో అదే విధంగా" "ఏదైతే ఉన్నదో అదే" "ఎక్కడైతే ఉన్నదో అదే" "ఎలాంటి రికోర్స్ ప్రాతిపదికత లేకుండా" విధానం ద్వారా విక్రయం నిర్వహించబడును.
3. ఇ-వేలం ద్వారా విక్రయం యొక్క షరతులు మరియు నిబంధనల కోసం పూర్తి స్థాయిలో ఇ-వేలం యొక్క ప్రాసెస్ డాక్యుమెంట్‌ను పరిశీలించాలి. దీనికి సంబంధించిన వివరాలు http://nesl.co.inవద్ద మరియు www.saibhaskarironslimited.inవద్ద అందుబాటులో ఉంటాయి లేదా atcirp.sbil@gmail.comలిక్విడేటర్ యొక్క మెయిల్‌పై సంప్రదించి కూడా పూర్తి వివరాలను పొందవచ్చును. ఫోన్ నెంబర్: 9959223615.
4. ఇ-వేలం వివరాలు & పాల్గొనేందు కోసం దయచేసి శ్రీ అరవెంతం ఎస్ ఇ వారిని ఫోన్ నెంబర్: 9384676709 పై, ఇ-మెయిల్: araventhanse@nesl.co.inవద్ద లేదా గుంజన్ నారులు వారిని ఫోన్ నెంబర్: 8178446956పై, ఇ-మెయిల్:gunjann@nsel.co.in వద్ద సంప్రదించగలరు.
5. ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ) సమర్పణ కోసం ఆసక్తి కలిగిన బిడ్డర్లంతా చివరి తేదీగా 07-11-2024, గం.5-00 ఐఎస్‌టి గ్రహించాలని కోరడమైనది.
6. ఇఎంది చెల్లింపు కోసం చివరి తేదీ& సమయం & ఇతర దరఖాస్తుల కోసం అర్హులైన బిడ్డర్లు 17-11-2024, సా.గం.5-00 ఐఎస్‌టి గ్రహించాలి.
7. బెత్వాపాక బిడ్డర్లంతా పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి బిడ్ సమర్పించాలని కోరడమైనది.
8.ఇ-వేలంలోని షరతులు మరియు నిబంధనలను మార్చడం లేదా రద్దు చేయడం లేదా పొడిగించే అధికారం లిక్విడేటర్‌కు ఉంటుంది.
8. ఇ-వేలం ప్రకటనకు సంబంధించి అనుబంధం/ సందేహాల నివృత్తి& సవరణలు లేదా ఇ-వేలానికి సంబంధించిన ప్రాసెస్ డాక్యుమెంట్ కార్పొరేట్ డెటార్ యొక్క వెబ్‌సైట్ వద్ద అప్లోడ్ చేయబడును (దీనికి సంబంధించి బహిరంగ ప్రకటన లేదా వార్తాపత్రికలో ప్రచురణ లేదా ఇతర మార్గాల ద్వారా ప్రకటన ఇవ్వబడదు)

సం/- డాక్టర్ కొండపల్లి వెంకట శ్రీనివాస్
Reg. No. IBBI/IPA-001/IP-P00520/2017-18/10945
తేది:24-10-2024 **లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్**
ప్రదేశం: హైదరాబాద్ Email: cirp.sbil@gmail.coms

గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్,
హైదరాబాద్ వద్ద వారి సమక్షంలో
సిఎ(సిఎఎ) నెం. 24/230/హెచ్‌డిబి/2024
తో సంబంధించి
సిపి(సిఎఎ) నెం. 31/230/హెచ్‌డిబి/2024
కంపెనీల చట్టం, 2013 విషయంలో
మరియు
మహ గణపతి మాన్యుఫ్యాక్చరల్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("విలీనమవుతున్న కంపెనీ 1" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1")
మరియు
మహశ్రీ మాన్యుఫ్యాక్చరల్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("విలీనమవుతున్న కంపెనీ 2" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2")
మరియు
సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("విలీనమవుతున్న కంపెనీ 3" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3")
మరియు
ఎన్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("విలీనం చేసుకుంటున్న కంపెనీ" (లేదా) "ట్రాన్స్‌ఫరీ కంపెనీ")
మరియు
వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతల విషయంలో

మహ గణపతి మాన్యుఫ్యాక్చరల్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
తన నమోదిత కార్యాలయం ఎన్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఎ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన అధీకృత సంతకందారు **శ్రీ ఏసు దాస్ చింతమనేనిచే** ప్రాతినిధ్యం వహించబడుతున్నది
...1వ పిటిషనర్/ విలీనమవుతున్న కంపెనీ 1 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1
మరియు
మహశ్రీ మాన్యుఫ్యాక్చరల్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
తన నమోదిత కార్యాలయం ఎన్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఎ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన అధీకృత సంతకందారు **శ్రీ జి. వెంకటేశ్వరరావుచే** ప్రాతినిధ్యం వహించబడుతున్నది
...2వ పిటిషనర్/ విలీన కంపెనీ 2 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2
సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్
తన నమోదిత కార్యాలయం ఎన్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఎ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన డైరెక్టర్ **శ్రీ శేషు కుమార్ గొర్నేనిచే** ప్రాతినిధ్యం వహించబడుతున్నది
...3వ పిటిషనర్/ విలీనమవుతున్న కంపెనీ 3 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3
ఎన్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
తన నమోదిత కార్యాలయం ఎన్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఎ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన డైరెక్టర్ **శ్రీమతి ఆషా ప్రియ మండవ** చే ప్రాతినిధ్యం వహించబడుతున్నది
...4వ పిటిషనర్/ విలీనం చేసుకుంటున్న కంపెనీ (లేదా) ట్రాన్స్‌ఫరీ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఎన్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనం చేసుకుంటున్న కంపెనీ/ ట్రాన్స్‌ఫరీ కంపెనీ) తో మహ గణపతి మాన్యుఫ్యాక్చరల్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1) మరియు మహశ్రీ మాన్యుఫ్యాక్చరల్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 2 / ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2) మరియు సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 3/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3) (అన్ని కలిపి "పిటిషనర్ కంపెనీలు"గా పిలువబడతాయి) మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతల యొక్క విలీన పథకం మంజూరు కొరకు కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 230 నుంచి 232 కంపెనీల చట్టం, 2013 యొక్క ఇతర వర్తించు నిబంధనల క్రింద ఉమ్మడి కంపెనీ పిటిషన్ పిటిషనర్ల కంపెనీచే 20 సెప్టెంబర్ 2024న సమర్పించబడినది మరియు 27 సెప్టెంబర్ 2024న అనుమతించబడినది మరియు సదరు పిటిషన్‌ను 06 డిసెంబర్, 2024న గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద వారి సమక్షంలో విచారణకు నిర్ణయించబడినది.
సదరు పిటిషన్‌కు మద్దతు తెలుపుటకు / వ్యతిరేకించుటకు ఆసక్తి గల ఏ వ్యక్తి అయినా అతని / ఆమె ఉద్దేశ్యం యొక్క ప్రకటన అతని /ఆమె చే సంతకం చేయబడి అతని / ఆమె న్యాయవాదిచే సంతకం చేయబడి అతని / ఆమె పేరు మరియు చిరునామాతో పిటిషన్ యొక్క విచారణకు నిర్ణయించిన తేదీకి కనీసం రెండు రోజులు ముందు పిటిషనర్ల యొక్క న్యాయవాదికి చేరునట్లుగా పిటిషన్ యొక్క న్యాయవాదికి చేరునట్లుగా పంపవలెను. ఒకవేళ అతని / ఆమె పిటిషన్‌ను వ్యతిరేకించుచున్న యెడల వ్యతిరేకించుటకు గల ఆధారాలు లేదా అతని / ఆమె అఫిడవిట్ యొక్క ప్రతిని ఆ ప్రకటనతో జతపర్చవలెను. పిటిషన్ యొక్క ప్రతి కావలసిన ఏ వ్యక్తి అయినా అందుకు నిర్దేశించిన ఛార్జీల యొక్క చెల్లింపుపై ఈ దిగువ సంతకందారు నుంచి పొందవచ్చును.

శ్రీ వి.బి. రాజు
పిటిషనర్ల కొరకు న్యాయవాది,
చిరునామా: నెం.106, ధనుంజయ టవర్స్, రోడ్డు నెం.1,
తేది : 22-10-2024 బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఫోన్: 9849120947,
ప్రదేశం: హైదరాబాద్ ఇ-మెయిల్: officevbraj@gmail.com

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- పోలీసులకు స్వేచ్ఛనిచ్చి వాళ్లను పనిచేసుకోనివ్వాలి
- తమపైకి.. అశోక్ నగర్‌లో పిల్లలపైకి పోలీసులను ఉసికొల్పొద్దు
- వెంటనే హోంమంత్రిని నియమించండి :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- బాగ్ అంబర్‌పేటలో హత్యకు గురైన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్..
- లింగారెడ్డి దంపతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ప్రభుత్వం పోలీసులను స్వేచ్ఛగా పనిచేయనివ్వడంలేదని ఆరోపించారు. వారికి స్వేచ్ఛనిచ్చి వాళ్ల పని వాళ్లని చేసుకోనివ్వాలన్నారు. రాష్ట్రంలో వెంటనే హోం మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్ అంబర్‌పేట సాయిబాబానగర్ కాలనీలో ఇటీవల హత్యకు గురైన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పి.లింగారెడ్డి దంపతుల ఇంటికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి. పద్మవెంకటరెడ్డి, విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. లింగారెడ్డి, ఊర్మిళ అనే వృద్ధ దంపతులను పట్టపగలు వారి ఇంటిపై దాడి చేసి కిరాతకంగా హత్య చేశారన్నారు. లింగారెడ్డి ముగ్గురు కుమార్తెలు అమెరికాలో ఉన్నారు. హైదరాబాద్ లాంటి ప్రశాంతమైన నగరంలో ఇలాంటి సంఘటన జరగటంతో వారంతా షాక్‌లో ఉన్నారని తెలిపారు. తమ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్వయంగా వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో వారి కుటుంబానికి ధైర్యం చెప్పేందుకే ఇక్కడకు వచ్చినట్టు చెప్పారు. జంట హత్యలకు పాల్పడిన నిందితులను వీలైనంత త్వరగా అరెస్టు చేసి ప్రజల ముందుంచాలని కోరారు. ఈ జంట హత్య కేసులో ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇన్‌స్పెక్టర్‌ను అడిగితే ఒక కొలిక్కి వచ్చిందని చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవని, దారుణమైన పరిస్థితులు ఉన్నాయంటూ స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి అనుచరుడిని హత్య చేశారని అన్నారు. ఇక్కడ వృద్ధ జంటను హత్య చేశారని, దాంతో హైదరాబాద్‌లో ప్రజలు భయంతో ఉన్నారని చెప్పారు. శాంతిభద్రతలు అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని నగర సీపీ, డీజీపీలను కోరుతున్నానన్నారు. పోలీసు అధికారులను తమ పైకి.. అశోక్ నగర్‌లో పిల్లల పైకి ఉసికొల్పకుండా శాంతిభద్రతలు కల్పించాలన్నారు. ప్రజలకు ధైర్యం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని.. సరైన విధంగా శాంతిభద్రతలు మెయింటెన్ చేయాల్సిన బాధ్యత సీఎంపై ఉందని తెలిపారు. అది చేయకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని ఎవరి మీద కేసులు పెట్టించాలా? ఎవరెంబడి ఎట్ల పడాలా? ఎవరిని ఎట్లా వేధించాలా? ఇది మాత్రమే ఎజెండాగా పెట్టుకొంటే శాంతిభద్రతలు ఖచ్చితంగా దెబ్బతింటాయని అన్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు దెబ్బతిన్నాయని, వాటిని బాగుచేయిస్తానని తమ ఎమ్మెల్యే ముందుకు వచ్చారని తెలిపారు. తాము పది లక్షల సీసీ కెమెరాలు నగరంలో ఏర్పాటు చేశామని, అవి పనిచేయకపోతే ప్రభుత్వం బాగుచేయించాలని, ప్రభుత్వం పట్టించుకోకపోతే తాము వాటికి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముఠా జయసింహ, డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్,, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్,సిద్ధార్థ ముదిరాజ్,ఎర్ర భీష్మ దేవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

డిస్కంల ప్రతిపాదనలు తిరస్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ప్రతిపాదించిన 2024-25 వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనలు (ఏఆర్ఆర్), 2025 నుంచి 2029 వరకు ఐదవ నియంత్రణ కాలానికి సంబంధించిన వ్యాపార, ఆదాయ అవశ్యకత, వీలింగ్ చార్జీలు, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీలపై బహిరంగ విచారణ జరిగింది. ఈ ప్రతిపాదనల్ని తిరస్కరించాలని పిటిషన్‌దారులు ముక్తకంఠంతో కమిషన్‌కు నివేదించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎస్ మధుసూదనాచారి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టి వల్ల విద్యుత్‌రంగంలో తెలంగాణ స్వర్ణయుగం అయ్యిందన్నారు. వ్యవస్థాపక సామర్థ్యం 7 వేల మెగావాట్ల నుంచి 24 వేల మెగావాట్ల వరకు చేరిందనీ, లాభాలు గడించే సంస్థలా దీన్ని చూడొద్దని చెప్పారు. విద్యుత్ చార్జీలు పెంచొద్దనీ, ప్రభుత్వమే సబ్సిడీలు ప్రకటించి, ఆ భారం భరించాలని కోరారు. దీనిపై విద్యుత్‌రంగ నిపుణులు, సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ కన్వీనర్ ఎమ్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వమే అన్నింటికీ సబ్సిడీలు ఇస్తే, ఈఆర్సీ, ఏఆర్ఆర్‌లు, బహిరంగ విచారణలు ఏవీ అవసరం లేదని అన్నారు. ఏ విధానాలతో విద్యుత్ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయో వాటిని సమీక్షించాలే తప్ప, అన్నింటినీ ప్రభుత్వమే భరించాలి అనడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలపై ఒకసారి రూ.5,600 కోట్లు, మరోసారి దాదాపు రూ.7,800 కోట్ల విద్యుత్ భారాలు మోపారని గుర్తుచేశారు. వచ్చే ఐదేండ్లలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని విద్యుత్‌శాఖ మంత్రి ప్రకటించారనీ, ఇప్పటికే మిగులు విద్యుత్‌ను ఏం చేసుకోవాలో అర్థంకాక డిస్కంలు తలలు పట్టుకుంటుంటే, మళ్లీ అదనంగా వచ్చే విద్యుత్‌ను ఏం చేసుకుంటారని ప్రశ్నించారు. ఓవైపు మిగులు విద్యుత్ అంటూనే ప్రభుత్వరంగంలోని జెన్‌కో యూనిట్లను బ్యాకింగ్‌డౌన్ చేస్తున్నారన్నారు. ఈఆర్సీ కూడా వెనుకాముందు ఆలోచించకుండా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు (పీపీఏ) అనుమతులు ఇచ్చేసిందని ఆక్షేపించారు. అధిక ధరలకు బహిరంగ మార్కెట్ నుంచి మనం కరెంటును కొని, మన మిగులు విద్యుత్‌ను అతితక్కువ ధరకు అమ్ముతున్నామని గుర్తుచేశారు. మిగులు విద్యుత్‌ను నియంత్రించకుంటే ఆ భారం తిరిగి వినియోగదారులపైనే పడుతుందని చెప్పారు. ఈ విషయంలో డిస్కంలు పారదర్శకంగా వ్యవహరించట్లేదని విమర్శించారు. ఫిక్స్‌డ్ చార్జీలను ఆ స్థాయిలో పెంచాల్సిన అవసరం లేదని సూచించారు. కేవలం రూ.1,221 కోట్ల ఆదాయం కోసం టారిఫ్ ప్రతిపాదనలు చేశారనీ, ఈ సొమ్ము వస్తే డిస్కంల కష్టాలు తీరతాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు రాబట్టుకోవాలనీ, అంతర్గత సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. డిస్కంల ప్రతిపాదనల్ని తిరస్కరించాలని కోరారు. భారత్ కిసాన్ మోర్చాకు చెందిన పలువురు కార్యకర్తలు డిస్కంల ప్రతిపాదనలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పలు స్థానిక సమస్యల్ని ప్రస్తావించారు. సంస్థలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించారు. విద్యుద్ఘాతాలతో సంభవించిన వ్యక్తుల మరణాలు, పశు మరణాలు, పరిహారాల చెల్లింపు, పనుల్లో జాప్యత వంటి అంశాలపై అధికారుల్ని వివరణ అడిగారు.

చార్జీల పెంపు లేదు-సీఎమ్‌డీ

కరెంటు చార్జీల పెంపు ఉండబోదనీ, సామాన్యులపై ఎలాంటి ఆర్థిక భారాలు మోపట్లేదని టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ స్పష్టం చేశారు. కేవలం 300 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించేవారి ఫిక్స్‌డ్ చార్జీని మాత్రమే రూ.50కి పెంచాలని ప్రతిపాదించామన్నారు. హెచ్‌టీ వినియోగదారులపై కూడా చార్జీల భారం ఉండదని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్లకు ఫిక్స్‌డ్ చార్జీలు ఉండబోవనీ, వారిని ప్రోత్సహించేందుకే ఎలాంటి ఆర్థిక భారాలు వేయలేదన్నారు. తమ శాఖ పరిధిలో ఫ్యూస్, ఇతర సామాగ్రి మాయం అవుతున్నాయనీ, ఆ విషయాలు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. దానికోసమే ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించి, డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు. అనివార్య కారణాలతో నిర్దేశిత సమయంలో ఫైలింగ్స్ చేయలేదనీ, కోట్లమంది ప్రజలకు సంబంధించిన విషయం కాబట్టి ఇకపై అలాంటి పొరపాట్లు చేయబోమని అన్నారు.

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

SAREES

మా వద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణ పేట్ అన్ని రకముల పట్టు చీరలు, బెనారస్, కలకత్తా, సూరత్, ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. మియాపూర్, అల్విన్ కాలనీ, హైదరాబాద్. **Ph: 7396099834**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో **"నవతెలంగాణ"** పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NOTIFICATION : TGPGECET – 2023 (Admissions) M.Tech / M.Pharm - SPOT Admissions

GURU NANAK INSTITUTIONS TECHNICAL CAMPUS
(Non – Minority)
Khanapur (V), Ibrahimpatnam (M), Ranga Reddy District – 501 506,
Telangana, Ph:08414-20 21 20 Courses: M.Tech – CSE, M.Pharm: Pharmaceutics

SPOT Admissions

Left over / Vacant seats / Cancellations - due to non-reporting of admitted students for M.Tech / M.Pharmacy courses will be filled by eligible candidates under Institutions SPOT Admissions, Candidates, may please report with their original certificates for Spot Admission at Campus on 31-10-2024 from 11.00 AM to 03.00 PM.

Date:23-10-2024 by Director / Principal

Fee reimbursement is not applicable to the candidates admitted Under Institutional Spot Admissions. The admission will be made as per the norms of Govt. of TGCHE

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Central Bank of India
అత్తాపూర్ బ్రాంచ్, చిరునామా: ఇంటి నెం.4-3-143/ ఎ, బిపిఆర్ టవర్స్, సిటీ-అత్తాపూర్, జిల్లా: రంగారెడ్డి, స్టేట్: తెలంగాణ, పిన్: 500048.

అనుబంధం-4
స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) ప్రకారం)(స్థిరాస్తి కొరకు)

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) మరియు 13(2) దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాల ద్వారా దిగువ పేర్కొన్న సంతకందారు మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అత్తాపూర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న మరియు **రుణగ్రహీతయునటువంటి (శ్రీ మౌదెగ